కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీరస్తు

శ్రీ మహాలక్ష్మీ కవచమ్

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute



శ్రీ మహాలక్ష్మీ కవచమ్

- భావార్థముతో -

అస్య శ్రీ మహాలక్ష్మీ కవచ మంత్రస్య బ్రహ్మా ఋషిః గాయత్రీ చందః మహాలక్ష్మీ దేవతా మహాలక్ష్మీ ప్రీత్యర్థం జపే వినియోగః

బ్రహ్మదేవుడు స్వయముగా గాయత్రీ ఛందస్సులో స్తుతించిన శ్రీ మహాలక్ష్మీ కవచమును, నేను శ్రీ మహాలక్ష్మీ దేవతా ప్రీతికొరకు ప్రార్థించుచున్నాను.

ఇంద్ర ఉవాచ:

01. సమస్త కవచానాం తు తేజస్వీ కవచోత్తమం
ఆత్మరక్షణమారోగ్యం సత్యం త్వం బ్రూహి గీష్పతే।

ఇంద్రుడు దేవగురువైన బృహస్పతితో, గురుదేవా, కవచములలో కెల్ల అత్యుత్తమమైనది, ఆరోగ్యమును, ఆత్మరక్షణము ప్రసాదించేది అయిన స్తోత్రమును వివరించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీగురు ఉవాచ:

02. మహాలక్ష్మ్యాస్తు కవచం ప్రవక్ష్యామి సమాసతః।
చతుర్దశసు లోకేషు రహస్యం బ్రహ్మణోదితం॥

అప్పుడు బృహస్పతి, ఇంద్రా, పదునాలుగు లోకములలోనూ అత్యంత రహస్యమైనది, బ్రహ్మదేవునిచే నాకు ప్రసాదింపబడినది అయిన శ్రీ మహాలక్ష్మీ కవచమును నీరు వివరించుచున్నాను. ఆలకింపుము.

బ్రహ్మ ఉవాచ:

03. శిరో మే విష్ణుపత్నీ చ లలాటమమృతోద్భవా।
చక్షుషీ సు విశాలాక్షీ శ్రవణే సాగరామ్బుజా॥

విష్ణు దేవుని దేవేరియైన లక్ష్మీదేవి నా శిరోభాగమును, అమృతముతో పాటు జనించిన దేవి నా ఫాలభాగమును, విశాలమైన నేత్రములు కలిగిన మాత నా కన్నులను, క్షీరసాగమునుండి ఉద్భవించిన జనని నా కర్ణములను రక్షించుగాక.

04. ఘ్రాణం పాతు వరారోహా జిహ్వామామ్నాయ రూపిణీ।
ముఖం పాతు మహాలక్ష్మీః కణ్ఠం వైకుంఠ వాసినీ॥

వరప్రదాయినియైన తల్లి నా నాసికను, ఆహారప్రదాతయైన మాత నా జిహ్వను, మహాలక్ష్మీదేవి నాముఖమును, వైకుంఠవాసిని నా మెడ భాగమును రక్షించుగాక.

05 స్కందౌ మే జానకీ పాతు భుజౌ భార్గవనందినీ।
బాహూ ద్వౌ ద్రవిణే పాతు కరౌ హరివరాఙ్గనా॥

జనకుని పుత్రికయైన సీతాదేవి నా కంఠభాగమును, భృగుమహర్షి పుత్రిక నా భుజములను, ఐశ్వర్యప్రదాయిని నా రెండు బాహువులను, హరిపత్ని నా రెండు హస్తములను రక్షించుగాక.

06. వక్షః పాతు చ శ్రీదేవి హృదయం హరిసున్దరీ।
కుక్షిం చ వైష్ణవీ పాతు నాభిం భువనమాతృకా॥

శ్రీదేవి నా వక్షస్థలమును, హరిసుందరి నా హృదయమును, వైష్ణవీదేవి నా ఉదరభాగమును, జగదీశ్వరి నా నాభి స్థానమును రక్షించుగాక.

07. కటిం చ పాతు వారాహీ సక్థినీ దేవదేవతా।
ఊరూ నారాయణీ పాతు జానునీ చంద్రసోదరీ॥

వారాహీదేవి నా కటిభాగమును, దేవతలందరికీ ఈశ్వరి నా కీళ్ళ భాగములను, నారాయణి నా ఊరుభాగమును, చంద్రసహోదరి నా మోకాళ్ళను రక్షించుగాక.

08. ఇందిరా పాతు జంఘే మే పాదౌ భక్తనమస్కృతా।
నఖాన్ తేజస్వినీ పాతు సర్వాఙ్గం కరూణామయీ॥

ఇందిరాదేవి నా జంఘములను, దేవతలచే స్తుతించబడే మాత నా పాదములను, ఉజ్జ్వలముగా ప్రకాశించే తల్లి నా నఖములను, దయాసముద్రురాలైన జనని నా శరీర భాగములన్నిటినీ రక్షించుగాక.

09. బ్రహ్మణా లోకరక్షార్థం నిర్మితం కవచం శ్రియః।
యే పఠన్తి మహాత్మానస్తే చ ధన్యా జగత్త్రయే॥

సకల లోకములను రక్షించుటకై బ్రహ్మదేవుడు చేసిన ఈ స్తోత్రమును నిత్యము భక్తి శ్రద్ధలతో పఠించేవారు నిస్సందేహముగా మూడు లోకములలోనూ ధనవంతులుగా ప్రఖ్యాతి గాంచుతారు.

10. కవచేనావృతాంగనామ్ జనానాం జయదా సదా।
మాతేవ సర్వసుఖదా భవత్వమమరేశ్వరీ॥

ఈ కవచము చేత రక్షింపబడినవారు సర్వే సర్వత్రా విజయమును సాధిస్తారు. దైవ కార్యనిమిత్తమై ఆవిర్భవించే దేవీ, సకల జీవులను కరుణించి కాపాడుము.

11. భూయః సిద్ధిమవాప్నోతి పూర్వోక్తం బ్రహ్మణా స్వయం।
లక్ష్మీర్హరిప్రియా పద్మా ఏతన్నామత్రయం స్మరన్॥

ఈ కవచమును ప్రతి నిత్యం పారాయణ చేసి, లక్ష్మి, హరిసుందరి, పద్మ అనే మూడు నామములను ఎల్లప్పుడు స్మరించేవారు అనేకనేక అధిక ఫలితములను పొందుతారు.

12. నామత్రయ మిదం జప్త్వా స యాతి పరమాం శ్రియం।
యః పఠేత్స చ ధర్మాత్మా సర్వాన్కామాన వాప్నుయాత్॥

ఈ మూడు నామములను ఎల్లప్పుడు స్మరించేవారు ఇహములో తమ కోరికల నన్నిటినీ సిద్ధింపచేసుకుని, అంత్యమున లక్ష్మీస్థానమును చేరుకుంటారు.

// ఇతి శ్రీ మహాలక్ష్మీ కవచమ్ సంపూర్ణమ్ //

- - - = = = - - -



ఇంద్ర కృత లక్ష్మీ స్తోత్రం

(శ్రీ దేవి భాగవతము నవమ స్కంధం)

ఓమ్ నమః కమల వాసిన్యై నారాయణ్యై నమో నమః
కృష్ణప్రియాయై సతతం మహాలక్ష్మ్యై నమో నమః
పద్మపత్రేక్షణాయై చ పద్మాస్యాయై నమో నమః
పద్మాసనాయై పద్మిన్యై వైష్ణవ్యై చ నమో నమః
సర్వ సంపత్స్వరూపిణ్యై సర్వారాధ్యై నమో నమః
హరి భక్తిప్రదాత్ర్యై చ హర్షదాత్ర్యై నమో నమః
కృష్ణవ క్షఃస్థితాయై చ కృష్ణేశాయై నమో నమః
చంద్ర శోభా స్వరూపాయై రత్న పద్మే చ శోభనే
సంపత్త్యధిష్ఠాతృదేవ్యై మహాదేవ్యై నమో నమః
నమో వృద్ధి స్వరూపాయై వృద్ధిదాయై నమో నమః
వైకుంఠే యా మహాలక్ష్మీర్యా లక్ష్మీః క్షీరసాగరే
స్వర్గలక్ష్మీరింద్రగేహే రాజ్యలక్ష్మీర్నృపాలయే
గృహలక్ష్మీశ్చ గృహిణాం గేహే చ గృహదేవతా
సురభిస్సాగరే జాతా దక్షిణా యజ్ఞకామినీ
అదితిర్దేవమాతా త్వం కమలా కమలాలయా
స్వాహా త్వం చ హవిర్దానే కవ్యదానే స్వధా స్మృతా
త్వం హి విష్ణుస్వరూపా చ సర్వాధారా వసుంధర
శుద్ధసత్త్వస్వరూపా త్వం నారాయణపరాయణా
క్రోధహింసావర్జితా చ వరదా శారదా శుభా
పరమార్థప్రదా త్వం చ హరిదాస్యప్రదా పరా
యయా వినా జగత్సర్వం భస్మీభూతమసారకమ్
జీవన్మృతం చ విశ్వం చ శశ్వత్సర్వం యయా వినా
సర్వేషాం చ పరా మాతాసర్వబాంధవరూపిణీ
ధర్మార్థకామమోక్షాణాం త్వం చ కారణరూపిణీ
యథా మాతా స్తనాంధానాం శిశూనాం శైశవే సదా
తథా త్వం సర్వదా మాతా సర్వేషాం సర్వరూపతః
మాతృహీనస్స్తనాంధస్తు స చ జీవతి దైవతః
త్వయా హీనో జనః కో ఽపి న జీవత్యేవనిశ్చితమ్
సుప్రసన్నస్వరూపాత్వం మాం ప్రసన్నా భవా ఽంబికే
వైరిగ్రస్తం చ విషయం దేహి మహ్యం సనాతని
అహం యావత్త్వయా హీనో బంధుహీనశ్చ భిక్షుకః
సర్వసంపద్విహీనశ్చ తావదేవ హరిప్రియే
జ్ఞానం దేహి చ ధర్మం చ సర్వసౌభాగ్యమీప్సితమ్
ప్రభావం చ ప్రతాపం చ సర్వాధికారమేవ చ
జయం పరాక్రమం యుద్ధే పరమైశ్వర్యమేవ చ

- - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



Kiron Type Institute

Kiron Type Institute